# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

బుధవారం 15 మే 2024

సంపుటి.01 సంచిక.301




## వారణాసిలో మోడీ నామినేషన్

# పాలనపైనే దృష్టి



**హైదరాబాద్:** 'రాష్ట్రంలో ఎన్నికలు ముగి శాయి. రాజకీయం అయిపోయింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు, విమర్శలు, ప్రతి విమర్శలకు సమయం అయిపోయింది. నా విమర్శకులు ఏం మాట్లాడినా నేను పట్టించుకోను..' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. బుధవారం నుంచి సచివాలయానికి వెళ్తానని.. పాలనపై, ప్రజల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడతానని తెలిపారు. రైతు రుణమాఫీ, తడిచిన ధాన్యం కొను గోళ్లు, విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, యూని ఫామ్‌లు, హాస్టళ్లకు సన్నబియ్యం లాంటి కార్య క్రమాల అమలు పనిని ప్రారంభిస్తానని వివరించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో రేవంత్ విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలతో పాటు పలు అంశాలపై తన ఆలోచనలు పంచుకున్నారు.

**ఒక్క మెదక్‌లోనే బీఆర్ఎస్ పోటీలో ఉంది**

లోక్‌సభ ఎన్నికల్లో 13 స్థానాల్లో విజయం సాధిస్తాం.మహబూబ్‌నగర్ పార్లమెంటులో 50 వేల మెజా ర్టీతో గెలవబోతున్నాం. కంటోన్మెంట్ అసెంబ్లీలో 20 వేల మెజార్టీతో గెలుస్తాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఏం చేసిందన్న దానిపైనే ఫలితం ఆధారపడి ఉంటుంది. బీఆర్ఎస్ బలవంతంగా మాకు బీజేపీని ప్రత్యర్థిగా సృష్టించింది. బీఆర్ఎస్ వ్యవస్థనంతటినీ తీసుకెళ్లి బీజేపీకి ఔట్‌సోర్సింగ్ చేశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ నిలబడుతుందా లేదా అన్నది చూడాలి. ఆ పార్టీకి ఐదారు చోట్ల డిపాజిట్లు రావు. ఒక్క మెదక్‌లోనే పోటీలో ఉంది. ఈ ఎన్నికల్లో మోదీ గాలి లేదు. దేశ వ్యాప్తంగా బీజేపీకి 220కి ఓ పదిశాతం ఎక్కువో, తక్కువో వస్తాయి. కేంద్రంలో సొంతంగా అధికారంలోకి రాదు. 12 సీట్లు గెలిచి ప్రధాని రేసులో ఉంటానన్న కేసీఆర్ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ అయినా మాకేం అభ్యంతరం లేదు. మా ప్రభుత్వం పడిపోవాలంటే బీఆర్ఎస్, బీజేపీలు కలిసే ప్రయత్నం చేయాలి కదా. అలా జరిగితే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలందరూ బీజేపీ వైపునకే వెళ్లాలని ఏముంది? సగం మాతో కూడా రావచ్చు. అలాంటప్పుడు బీఆర్ఎస్ పార్టీనే మిగలదు.

> నేటి నుంచి సచివాలయానికి వెళ్తా..
> ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి పనిచేస్తా
> విలేకరులతో సీఎం రేవంత్ ఇష్టాగోష్టి.. లోక్‌సభ ఎన్నికల్లో 13 సీట్లు గెలుస్తామని అంచనా
> భవిష్యత్తులో బీఆర్ఎస్ నిలబడుతుందో లేదో చూడాలి.. ఈ ఎన్నికల్లో మోదీ గాలి లేదు..
> కేంద్రంలో బీజేపీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదు
> రైతు రుణమాఫీ కోసం రైతు సంక్షేమ కార్పొరేషన్
> రేషన్‌షాపుల్లో పేదలకు అవసరమైన వస్తువులు ఇచ్చే ఆలోచన

**రైతు రుణాల బాధ్యత తీసుకుంటాం**

రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్ఎల్‌బీసీ)కి అన్ని విషయాలు చెప్పాం. రైతులకు ఏ బ్యాంకులో ఎంత రుణం ఉందో లెక్కలు తీయమని చెప్పాం. ఈ రుణాలకు మేం బాధ్యత తీసుకుంటాం. రైతు సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దానికి ఆదాయం చూపించి రుణాలపై బ్యాంకర్లను ఒప్పిస్తాం. రైతులను అప్పుల నుంచి విముక్తులను చేస్తాం.

**అందరితో చర్చించిన తర్వాతే నిర్ణయాలు**

బీఆర్ఎస్ గత పాలనలో వివాదాస్పదమైన అన్ని అంశాలపై అసెంబ్లీలో లేదంటే అఖిలపక్షం ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకుంటాం. రైతు సంఘాలతో సమావేశమై అభిప్రాయాలు తీసుకుంటాం. రైతుకు పెట్టుబడి, గిట్టుబాటు ధరలు కల్పించడంపై నా ఫోకస్ 100 శాతం ఉంటుంది. రైతుబంధు ఇవ్వలేదన్నారు. మే ఆరోతేదీ కల్లా 100 శాతం వేసి చూపించాం. గతంలో డిసెంబర్ వరకూ వేసేవాళ్లు. రైతుబంధు కొత్త నిబంధనలపై ఆషామాషీగా నిర్ణయాలు తీసుకోబోం.

**రేషన్‌షాపుల్లో సంస్కరణలు**

రేషన్‌షాపుల ద్వారా గతంలో మేం 9 వస్తువులిచ్చే వాళ్లం. ఇప్పుడు బియ్యం మాత్రమే ఇస్తున్నారు. తాజాగా రైతులు పండించే అన్ని పంటలను గిట్టు బాటు ధర కంటే కొంచెం ఎక్కువే ఇచ్చి కొనుగోలు చేసి వాటిని ఉత్పత్తుల కింద మార్చి రేషన్‌షాపుల ద్వారా పేదలకు తక్కువ ధరకు ఇచ్చే ఆలోచన చేస్తున్నాం. వడ్లు కొని మేమే సన్న బియ్యం తయారు చేసి పేదలకిస్తాం. ఇక్కడ పండే దొడ్డు బియ్యాన్ని ఎఫ్‌సీఐకిస్తాం. మిల్లర్లు ఎక్కడైనా తేడా చేస్తే లోపల వేస్తా. రైతుకు, వినియోగదారుడికి మధ్య వారధిగా ప్రభుత్వం ఉంటుంది.

**పదేళ్లలో వందేళ్ల ప్రణాళికలు**

పదేళ్లు ఇక్కడే ఉంటా. 2024%-%34 వరకు తెలంగాణ రాష్ట్రమే నా ప్రపంచం. ఈ పదేళ్లలో వందేళ్లకు సరిపడా ప్రణాళికలు రూపొందించి భావితరాలకు అందించడమే నా బాధ్యత. కొత్తగా మంత్రి పదవులు రెండయితే గ్యారంటీ వస్తాయి. నేనైతే అధిష్టానాన్ని నాలుగు భర్తీ చేసుకునేందుకు అనుమతి అడుగుతున్నా. అనుమతి లభిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీలకు ఒక్కొక్కటి చొప్పున వస్తాయి.

**యూటీ.. ఓ విఫల ప్రయోగం**

హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతం (యూటీ) చేస్తారనే చర్చ చేస్తున్న వారికి మెదడు లేనట్టే.



2లో..

## 12 నుంచి 14 ఎంపి సీట్లు గెలుస్తున్నాం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

# సమస్యలపై సింగరేణి కార్మికుల్లో ఆశలు

## కోల్ ఇండియా జీతాల కోసం డిమాండ్

**రామగుండ:** సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహి స్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయవనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్థాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి.





2లో..

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు



## ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం

400 సీట్లు లక్ష్యం కోసం పోరాడుతున్నాం


బెంగాల్ ప్రచారంలో అమిత్ షా వెల్లడి

2లో..

## హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణికుల రాక

పంతంగి టోల్‌గేట్ వద్ద భారీగా రద్దీ

ఎల్బీనగర్-మియాపూర్ మధ్య మెట్రోకు తాకిడి



2లో..



2లో..

## కవితకు మరోమారు నిరాశ

20వ తేదీ వరకు కస్టడీ పొడిగింపు

## ఇండియా,ఎన్డీఏ కూటమిలకు షాక్

ప్రాంతీయ పార్టీలదే ఇక హవా

బిఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి

కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు

బిఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు

కెసిఆర్ బస్సుయాత్రతో

అనుకూలంగా పరిస్థితులు


మీడియా సమావేశంలో

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్

2లో..



## ఇప్పటికే 270 సీట్లు గెలిచేసాం



**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో మోదీ ఇప్పటికే 270 సీట్లు గెలిచినట్టు తాను చెప్పగలనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. నాలుగు దశల్లో అవసరమైన సీట్లు గెలిబోతు న్నామని అన్నారు. 400కు పైగా సీట్లలో గెలుపు సాధించడమే లక్ష్యంగా ఈ ఎన్నికల్లో తాము పోరాడుతున్నామని పశ్చిమబెంగాల్లోని బాంగావ్‌లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ చెప్పారు. ఇంతవరకూ నాలుగు విడతల పోలింగ్ పూర్తయింది. 380 సీట్లకు ఎన్నికలు జరిగాయి. బెంగాల్‌లో కూడా 18 సీట్లకు ఎన్నికలు పూర్తయ్యాయి. 380 సీట్లలో ప్రధాని మోదీ 270 సీట్లు గెలుచుకోవడం ద్వారా సంపూర్ణ మెజారిటీని సాధించారని నేను కచ్చితంగా చెప్పగలను. 400కు పైగా సీట్లు గెలుచుకోవడమే మా లక్ష్యం అని అమిత్‌షా అన్నారు. సీఏఏపై మమతా బెనర్జీ అపోహలు వ్యాప్తి చేస్తున్నారని, ఈ చట్టం కింద మతువా తెగల వారు పౌరసత్వం పొందుతారని ఆయన హామీ ఇచ్చారు. సీఏఏ కేంద్ర ప్రభుత్వ చట్టమైనందున దానిని అమలు కాకుండా మమతా బెనర్జీ ఎంతమాత్రం అడ్డుకోలేరని స్పష్టం చేశారు. శరణార్థులైన సోదరులకు దేశ పౌరసత్వం లభించకుండా ఈ ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదన్నారు. ఇది మోదీ ఇచ్చిన వాగ్దానమని గుర్తుచేశారు. పౌరసత్వం అనేది కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశిష్ఠ అధికారమే కానీ, రాష్ట్ర ప్రభుత్వాలది కాదనే విషయం మమతా బెనర్జీ గుర్తుంచుకోవాలన్నారు.



# ఇండియా,ఎన్డీఏ కూటమిలకు షాక్



**రాజన్న సిరిసిల్ల:** పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రో÷-డడెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బలమైన సీనియర్ నాయకులను పోటీలో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి నిమిషంలో వచ్చిన పారాచూట్ లీడర్లకు సీట్లు కేటాయించింది. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్‌లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థుల పట్ల విముఖత కనబడింది. మా అభ్యర్థుల పట్ల ప్రజల్లో సానుకూలత కనబడింది. ఇవాళ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటలు పట్టించే పరిస్థితి గులాబీ దండు తీసుకొచ్చింది. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు వ్యవహారం నడుస్తోంది. ఆరేడు సీట్లలో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నాయకులను పెట్టింది. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ఇలా ఆరేడు సీట్లలో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించాడు. కిషన్ రెడ్డి కంటే ఎక్కువ రేవంత్ రెడ్డి కష్టపడ్డాడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

హైదరాబాద్:సామాన్య జనాలకు బంగారం ధరలు చుక్కలు చూపెడుతున్నాయి. దీంతో బంగారం కొనాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే తులం బంగారం(24 క్యారెట్) రూ.72 వేలు దాటి పరుగులు పెడుతోంది. దీంతో బంగారం అందని ద్రాక్షగా మారింది. ఈక్రమంలో మంగళవారం స్వల్పంగా బంగారం ధరలు దిగి వచ్చాయి. ఈరోజు తులంపై రూ.10 తగ్గగా, కిలో వెండిపై రూ.100 తగ్గింది. దీంతో దేశవ్యాప్తంగా బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 67,140 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,240కు చేరుకుంది. ఇక, కిలో వెండి ధర రూ.89,900గా ఉంది.దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,290 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,350గా ఉంది. ముంబై, బెంగళూరు, చెన్నై వంటి నగరాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,140 ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.73,240గా ఉంది.

## మిగతా మూడు దశల్లో మార్పు వచ్చేనా

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌లో మార్పు కనిపించడం లేదు. ప్రజలకు చేరువయ్యే ప్రకటనలు రావడం లేదు. కేవలం డబ్బుల పంపిణీ, మహిళల ఖాతాల్లో లక్ష జమవంటి పథకాలతో ఎన్నికల్లో గట్టెక్కాలని చూస్తోంది. కర్నాటక తరవాత తెలంగానలో అధికారం రావడంతో అలాంటి పథకాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించి ముందుకు సాగుతోంది. కర్నాటకలో బిజెపి అవినీతి, తెలంగాణలో కెసిఆర్ అహంకారం వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. అంతేగాని సంస్థాగతంగా కాంగ్రెస్ బలంగా ఉందనడానికి లేదు. కాంగ్రెస్ ఉచిత హామీలు ఏ మేరకు ఫలించాయన్నది రేపటి ఫలితాల్లో తేలనుంది. దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ కేవలం 2.32 శాతం మాత్రమే సంపాదించింది. ఉత్తరాఖండ్‌లో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించే పరిస్థితులు ఉన్నప్పటికీ గెలిపించగల నాయకత్వం లేదని రుజువు చేసుకుంది. పంజాబ్‌లో ఆఖరి రోజుల్లో ముఖ్యమంత్రిని తొలగించి, ఆచరణ సాధ్యం కాని ప్రయోగాలు చేసి కుప్పకూలిపోయింది. 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పంజాబ్‌లో డిపాజిట్ కోల్పోయారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది. 2014లో కాంగ్రెస్ 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉండేది. ఇప్పుడు కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. 2013కు ముందు 15 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలో ఉండేది.

2020 ఎన్నికల్లో ఆ పార్టీకి ఢిల్లీలో కేవలం 5 శాతం ఓట్ల కంటే తక్కువ వచ్చాయి. 63 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పూర్తిగా తుడిచి పెట్టుకుని పోయింది. ఢిల్లీ, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ తలరాతని మార్చగలగిన శక్తి ఇప్పుడున్న ముగ్గురు నేతలకు లేదు. అయితే కాంగ్రెస్ ఇప్పటికీ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఎంతో కొంత బలంగా ఉన్నది. ఇందులో కర్నాకట, తెలంగాణల్లో అధికారం దక్కించుకుంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా క్రింది స్థాయి నుంచి పార్టీలో జవజీవాలు కల్పించాల్సి ఉన్నది. గ్రామ స్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాల్సి ఉన్నది. దళితులు, వెనుకబడిన వర్గాలు మళ్లీ కాంగ్రెస్ పట్టులోకి వచ్చేందుకు ఏమిచేయగలమా అని ఆ పార్టీ నేతలు ఆలోచించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ జనంలో కదలిక తేగలిగిన పరిస్థితిలో ఉన్నదా లేదా, తెచ్చేం దుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అని ఆ పార్టీ నేతలే చర్చించుకోవాలి.

జనంలో కదలిక రావాలంటే జనాన్ని ఆలోచింపచేసే ఒక సిద్దాంతం, లేదా నినాదం అవసరం. ఎలాంటి నిర్ణయాలు తీసుకుని వెళితే ప్రజలు నమ్ముతారన్నది ముఖ్యం. ఆ దిశగా ఆలోచన చేయాలి. లేకుంటే కాంగ్రెస్ చరిత్రపుటల్లో మాత్రమే కనిపిస్తుంది. అందుకు మిగిలిన మూడు దశల ఎన్నికల్లో అయినా సంయమనంతో, స్పష్టతతో ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే కాంగ్రెస్‌ను నమ్ముతారు. మైఆనర్టీ ఓట్ల కోసం వెంపర్లాడితే మెజార్టీ ప్రజల తిరస్కరణకు గురికాక తప్పదు.

## కవితకు మరోమారు నిరాశ



**20వ తేదీ వరకు కస్టడీ పొడిగింపు**

**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ ఆశించిన బీఆర్ఎస్ కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఆమె బియిల్ ఇవ్వని కోర్టు కస్టడీని మాత్రం పొడగించింది. మంగళవారంతో జుడీషియల్ కస్టడీ ముగిసినప్పటికీ మే 20 వ తేదీ వరకు పొడగిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం రౌస్ అవెన్యూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం కీలక విచారణ జరిగింది. కవితకు మరో 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ పొడగించాలని కోర్టును ఈడీ కోరింది. 8 వేల పేజీలతో సప్లిమెంటరీ చార్జిషీట్ దాఖలు చేశామని ఈడీ తెలిపింది. దీంతో జుడీషియల్ కస్టడీని పొడగిస్తూ కోర్టు నిర్ణయం తీసుకుంది. ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్ పరిగణనలోకి తీసుకునే అంశంపై మే 20 న విచారణ జరుపుతామని రౌస్ అవెన్యూ కోర్టు పేర్కొంది.

## హైదరాబాద్‌కు తిరిగి ప్రయాణికుల రాక



**హైదరాబాద్:** విజయవాడ -హైదరాబాద్ రహదారిపై మరోమారు వాహనాల రద్దీ కారణంగా ట్రాఫిక్ పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ సహా తెలంగాణ ప్రాంతాల నుంచి సొంతూళ్లకు వెళ్లిన వారు తిరుగు ప్రయాణమయ్యారు. సోమవారం సాయంత్రం నుంచే వాహనాల రాక మొదలయ్యింది. ఈక్రమంలో మంగళవారం ఉదయం నుంచి వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. ఏపీలో ఓటింగ్ ముగియడంతో ఓటర్లు తమ వాహనాలలో తెలంగాణకు తిరుగు ప్రయాణం కావడంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై సోమవారం సాయంత్రం నుంచి ఒక్కసారిగా రద్దీ పెరిగింది. ఓటు హక్కు వినియోగించుకుని ఏపీ నుంచి తిరిగివస్తున్న ఓటర్ల వాహనాలతో చౌటుప్పల్ పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏపీతోపాటు కోదాడ, ఖమ్మం నుంచి అధిక సంఖ్యలో ఓటర్లు తిరిగివస్తున్న హైదరాబాద్ బాట పట్టారు. ఆఫీసులు, పనులు, వ్యాపారాలు ఉండటంతో సొంతూళ్లకు వెళ్లిన వారు ఒకేసారి తిరుగు ప్రయాణం కావడంతో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాగా శనివారం, ఆదివారం హైదరాబాద్ నుంచి విజయవాడకు వాహనాలు క్యూ కట్టగా రహదారి కిక్కిరిసిపోయిన కిలోమీటర్ల మేర భారీ ట్రాఫిక్ జామ్ కావడం తెలిసిందే. తాజాగా సైతం అదే పరిస్థితి కనిపిస్తోంది. దాంతో పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. ఇదిలావుంటే హైదరాబాద్ మెట్రోకు కూడా తాకిడి పెరిగింది. హైదరాబాద్ మెట్రో రైళ్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు సొంతూళ్లకు వెళ్లిన వారు తిరిగిరావడంతో మెట్రోలో రద్దీ పెరిగింది. ప్రధానంగా ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వైపు రైళ్లలో ఎక్కువ మంది ప్రయాణించారు. సాధారణంగా ప్రతి రోజూ ఉదయం 6 గంటలకు మెట్రో సేవలు ప్రారంభమవుతాయి. కానీ, మంగళవారం 5.30 నుంచే రాకపోకలు మొదలయ్యాయి. రద్దీ దృష్ట్యా మరిన్ని ట్రిప్పులు నడిపే అవకాశముంది. ఈ రూట్లో రైళ్లన్నీ క్రిక్కిరిసి పోయాయి.

## 12 నుంచి 14 ఎంపి సీట్లు గెలుస్తున్నాం





**జయశంకర్ భూపాలపల్లి:**జిల్లాలోని కాటారం మండలం దన్వాడలో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దత్తాత్రేయ స్వామి దర్శనం చేసుకోవడంతో తన జన్మధన్యమైం దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు12 నుంచి 14 సీట్లు కాంగ్రెస్ గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీచేసిన బస్సుయాత్ర, పాదయాత్రతో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడబోతోందన్నారు. రాహుల్ పోరాటాల ఫలితాలు.. కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా కూటమి ప్రజలు ఓట్ల ద్వారా చూపిస్తున్నారని తెలిపారు. కొన్ని పార్టీలు అన్ని బావజాలలను పక్కనపెట్టి ప్రజల్లో సెంటిమెంట్‌ను రెచ్చగొట్టడానికి చూశాయని మండిపడ్డారు. ప్రజలు మాత్రం ఇండియా కూటమి వైపే మొగ్గు చూపారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## అంచనాకు అందని ఓటరునాడి

**పెరిగిన ఓటింగ్ శాతంతో అందరిలోనూ ధీమా**

**రాష్ట్రవ్యాప్తంగా 3శాతం వరకు పెరిగిన ఓట్లు**

**హైదరాబాద్:** ఓటరు నాడిని అంచనా వేయడం అంత సులువైన పనికాదని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మరోసారి నిరూపించింది. గతంలో ఓటు వేసిన తరువాత ఓటరు ఏదో ఒకరకంగా తానెవరివైపు మొగ్గుచూపారో చెప్పకనే చెప్పే పరిస్థితులు ఉండేవి. ఐదు నెలల క్రితం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కానీ, సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కానీ పోలింగ్‌బూత్‌కు వచ్చిన ఓటరు తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు సుముఖత చూపలేదు. ఫలితంగా అభ్యర్థులు, ఆయా పార్టీల్లో మరింత ఉత్కంఠ పెరిగింది. ఈ ఎన్నికలు ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం అన్నది ఓటింగ్ సరళిని బట్టి అర్థం చేసుకోవడం కష్టంగా మారింది. అయితే పార్టీలన్నీ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి. ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడి మొత్తం ఓటర్లు, నమోదైన పోలింగ్ శాతం, అందులో పార్టీల వారీగా పోలైన ఓట్లను అంచనా వేయడం, అదీ మౌనముద్రలోకి జారుకున్న ఓటరు స్థితిని పరిగణనలోకి తీసుకొని అంచనా వేయడం దుర్లభమే అవుతుందని రాజకీయ పరిశీలకులకు చెప్తున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని అందుకున్నది. ఆరేడు స్థానాల్లో రాష్ట్ర పోలింగ్ సగటు కన్నా ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. పట్టణ ఓటరు కన్నా గ్రామీణ ఓటరే ఎక్కువ చైత న్యం ప్రదర్శించాడు. ఫలితంగా పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది.

ఐదు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితికి, సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోటీపడిన అభ్యర్థులు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ శ్రేణులు పోలింగ్‌బూత్‌ల వద్ద మోహరించాయి. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎవరు ఓట్లు వేశారు? ఎవరు వేయలేదో సరిచూసుకొని ఓటు వేయనివారిని పోలింగ్‌బూత్‌లకు రప్పించాయి. సోమవారం మాత్రం అటువంటి దృశ్యాలు కనిపించలేదు. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం వంటి స్థానాల్లో రాష్ట్ర సగటు పోలింగ్‌శాతం కన్నా ఎక్కువగా నమోదైంది. హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల స్థానాల్లో రాష్ట్ర సగటుకన్నా తక్కువగా రికార్డు అయింది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం, పోలింగ్‌శాతం తక్కువగా నమోదైన నియోజకవర్గాల్లో ఎవరు లాభపడతారనేది అంచనాకు అందడం లేదు. జాతీయ పార్టీలు రెండూ తొలి నుంచీ ద్విముఖ పోటీగానే భావించాయి. ఈ భావనను, వాటి ఆశలను బీఆర్ఎస్ తలకిందులు చేసిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 65 శాతం నమోదైంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన 62.72 శాతం కన్నా ఈసారి ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. ఈ శాతంలో కొంత మార్పు ఉండే అవకాశం ఉన్నది. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది.

# స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈ.వీ.ఎం లు.





**పరిశీలకులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్.**

**సీ.సీ కెమెరాల ద్వారా అనుక్షణం పర్యవేక్షణ లి సాయుధ బలగాల పహారా.**

**144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలు.**






**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మే 14**

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని 7 శాసనసభా నియోజకవర్గాలలో ప్రశాంత వాతావరణం నడుమ సాఫీగా పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం, కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)ను ఓట్ల లెక్కింపు కేంద్రమైన డిచ్పల్లిలోని సీఎంసీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు చేర్చారు. ఆయా సెగ్మెంట్ల నుండి తరలించిన ఈవీఎంలను జాగ్రత్తగా సరిచూసుకుని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా వాటిని స్ట్రాంగ్ రూంలలో నియోజకవర్గాల వారీగా క్రమపద్ధతిలో అమర్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ తో పాటు, అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లకు సీల్ వేశారు. పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లు ఈవీఎంల భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఎలాంటి గందరగోళం, లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సాయుధ బలగాలతో పహారా ఏర్పాటు చేశారు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా స్ట్రాంగ్ రూంలతో పాటు వాటి పరిసరాలను అనుక్షణం పరిశీలించేందుకు వీలుగా సీ.సీ కెమెరాలను అమర్చి, మానిటర్ల ద్వారా పర్యవేక్షణ జరిపిస్తున్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ నిషేధాజ్ఞలు అమలులోకి తెస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, సీ.పీ కల్మేశ్వర్ ప్రతి కౌంటింగ్ హాల్, స్ట్రాంగ్ రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. జూన్ 4న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఏర్పాటు చేసిన

సిసి కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరపాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఓట్ల లెక్కింపు విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది రాకపోకలకు, అభ్యర్థులు, ఏజెంట్ల రాకపోకల కోసం వేర్వేరు మార్గాలతో బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, కౌంటింగ్ టేబుల్స్, ఇతర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. కలెక్టర్ వెంట ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారులు ఉన్నారు.

# నిజామాబాద్ లో 71.92 శాతం పోలింగ్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, మే 14**

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సగటున 71.92 శాతం పోలింగ్ నమోదయ్యిందని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. మొత్తం 1704867 మంది ఓటర్లకు గాను 1226133 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. ఓటింగ్ లో పాల్గొన్న వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 673629 ఉండగా, పురుష ఓటర్లు 552465 మంది, ఇతరులు 39 మంది ఓటు వేశారని అన్నారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలైన ఓటింగ్ ను పరిశీలిస్తే, ఆర్మూర్ నియోజకవర్గంలో మొత్తం 212145 మంది ఓటర్లకు గాను 155159 ఓటర్లు (73.14 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. బోధన్ నియోజకవర్గంలో 223096 మంది ఓటర్లకు గాను 166330 ఓటర్లు (74.56 శాతం), నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో 304317 మంది ఓటర్లకు గాను 188159 ఓటర్లు (61.83 శాతం), నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 256593 మంది ఓటర్లకు గాను 191252 ఓటర్లు (74.54 శాతం), బాల్కొండ నియోజకవర్గంలో 226792 మంది ఓటర్లకు గాను 169524 ఓటర్లు (74.75 శాతం), కోరుట్ల నియోజకవర్గం పరిధిలో 245249 మంది ఓటర్లకు గాను 180867 ఓటర్లు (73.75 శాతం), జగిత్యాల నియోజకవర్గంలో 236675 మంది ఓటర్లకు గాను 174842 ఓటర్లు (73 .87 శాతం) తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని కలెక్టర్ వివరించారు.

# నిశిరాత్రిలో ఘోరం.. అయిదుగురి సజీవదహనం



పర్చూరు (మార్టూరు): సొంతూరిపై మమకారం... ఓటు వేయాలని దృఢ సంకల్పం.. పిల్లాజెల్లాతో ఇంటిల్లిపాదీ స్వస్థలాలకు విచ్చేశారు.. త్రికరణ శుద్ధితో బాధ్యతను నిర్వర్తించారు.
బంధుమిత్రులతో రెండు మూడు రోజులు సంతోషంగా గడిపారు. ఉద్యోగ విధులకు వెళ్లాలనే కొండంత ఆశతో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తిరుగు ప్రయాణమయ్యారు. అంతలోనే మృత్యువు.. టిప్పరు రూపంలో దూసుకొచ్చి.. బస్సు డ్రైవరుతో సహా నాలుగు నిండు ప్రాణాలను బలిగొంది.
కళ్లు తెరిచేలోపే.. అగ్నికీలలకు ఆహుతైన విషాదమిది. గాఢ నిద్రలో ఉన్న పదుల సంఖ్యలో ప్రయాణికులను తీవ్ర గాయాలపాలుజేసింది. క్షతగాత్రుల ఆర్తనాదాలు మిన్నంటిన వేళ స్థానికులు అప్రమత్తమై.. 108, పోలీసులకు సమాచారం చేరవేశారు.
స్థానికులు, క్షతగాత్రుల వివరాల మేరకు... బాపట్ల జిల్లా చినగంజాం నుంచి పర్చూరు, చిలకలూరిపేట మీదుగా హైదరాబాద్ వెళ్లేందుకు మంగళవారం రాత్రి అరవింద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు 40 మంది ప్రయాణికులతో బయలుదేరింది. వీరిలో చినగంజాం, గొనసపూడి, నీలాయపాలెం వారు ఎక్కువగా ఉన్నారు. వీరంతా సార్వత్రిక ఎన్నికల్లో ఓటేసి.. హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమైన వారే. మంగళవారం అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో చిలకలూరిపేట మండలం అన్నంబట్లవారిపాలెం – పసుమర్రు గ్రామాల మధ్య ఈవూరివారిపాలెం రోడ్డు వద్దకు వచ్చేసరికి ఎదురుగా శరవేగంగా కంకరతో వచ్చిన టిప్పర్.. బస్సును ఢీ కొట్టింది. క్షణాల్లో టిప్పర్‌కు మంటలు రేగి.. ఆపై వేగం తీవ్రత దృష్ట్యా బస్సుకు మంటలు వ్యాపించాయి.

**తేరుకునేలోపే తెల్లారిన బతుకులు**

ప్రమాద తీవ్రతకు క్షణాల్లో ట్రావెల్స్ బస్సు చోదకుడు.. మరో నలుగురు ఆహుతి అయ్యారు. మరో 20 మంది వరకు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రుల ఆర్తనాదాలు, బంధువుల శోకాలతో ఆ ప్రాంతంలో విషాదం మిన్నంటింది. స్థానికులు దుర్ఘటన సమాచారాన్ని 108, పోలీసులకు చేరవేయడంతో హుటాహుటిన వారు ప్రమాద స్థలికి చేరుకున్నారు. ప్రమాద తీవ్రత దృష్ట్యా.. చిలకలూరిపేట, యద్దనపూడి, చీరాల, యడ్లపాడు నుంచి 108 వాహనాలను ప్రమాద స్థలికి రప్పించారు.

# ఎన్నికల్లో పసుపుబోర్డుపైనే ప్రచారం

## గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**నిజామాబాద్:** నిజామాబాద్‌లో గెలుపు తమదంటే తమదన్న భావనలో ముగ్గురు నేతలు ఉన్నారు. ఎవరికి వారే లెక్కలు వేసుకుంటున్నారు. రాత్రి 10 గంటల వరకు నిజామాబాద్‌లో 71.47 శాతం, జహీరాబాద్‌లో 72.48 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. పెరిగిన ఓటింగ్ శాతం ఎవరికి అనుకూలంగా మారనున్నదనే అంశంపై జోరుగా చర్చ సాగుతున్నది. జూన్ 4వ తేదీన ప్రజాతీర్పు వెలువడనున్నది. నిజామబాద్ జిల్లా ప్రచారంలో పసుపుబోర్డు అంశమే ప్రధాన ఎన్నికల ఎజెండాగా మారింది. ఈ ఎన్నికల్లో ముగ్గురు నేతలు ధీమాగా ఉన్నారు. గెలుపు తమదంటే తమదన్న రీతిలో ఉన్నారు.
అయితే పసుపుబోర్డు ప్రకటించినా అది కార్యరూపం దాల్చలేదు. దాని పనితనం మొదలు కాలేదు. పసుపు రైతులకు మేలు జరగలేదు. పసుపుబోర్డు పేరుతో అర్వింద్ మోసం చేశారని కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు తమ ప్రచారంలో ఎదురుదాడికి దిగారు. జీవన్ రెడ్డి, బాజిరెడ్డిలు ఇద్దరూ బిజెపి లక్ష్యంగా ప్రచారంల చేశారు. అయితే పెరిగిన ఓటువాతం ఎవరికి అనుకూలం అన్న చర్చ చేస్తున్నారు. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల్లో జనం భారీగా తరలివచ్చి ఓటేశారు. తొలి రెండు గంటలు మందకొడిగా సాగిన పోలింగ్.. తొమ్మిది గంటల తర్వాత ఊపందుకుంది. సాయంత్రం వరకూ అదే రద్దీ కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం ఆరు దాటిన తర్వాత కూడా ఓటర్లు లైన్‌లో ఉండడంతో వారికి ఓటేసే అవకాశం కల్పించారు. మొత్తానికి చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ప్రధానంగా పల్లెల్లో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల్లో జనం బారులు తీరగా, పట్టణ వాసులు సైతం ముందుకొచ్చారు. గత ఎన్నికలతో పోల్చితే ఈసారి ఓటింగ్ శాతం పెరిగింది. చల్లబడ్డ వాతావరణం కూడా పోలింగ్ పెరగడానికి కారణమైంది. ఈ క్రమంలో జీవన్ రెడ్డి ప్రధానంగా గెలుపు తనదే అన్న ధీమాలో ఉన్నారు. మోడీ ఛరిష్మాతో గెలుపు బిజెపిదేనని అర్వింద్ అంటున్నారు. ప్రజలు కాంగ్రెస్, బిజెపిలతో విసిగి పోయారు కనుక మళ్లీ కెసిఆర్ కోసం తనకు ఓటేశారని బాజిరెడ్డి నమ్ముతున్నారు.



# ఉపాధి కోసం వలసబాట

**పట్టణాల్లో భవన కార్మిక కూలీలుగా జీవనం**

**హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ**

**విజయనగరం:** జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలసపోయాయి. వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు ఇప్పుడు కరోనా దెబ్బతీ మళ్లీ సొంతూళ్లకు రావడం పెరుగుతున్నాయి. వీరు ఇప్పుడు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. గతేడాది ఇలాగే వెళ్లిన వారు తిరిగి ఊళ్లకు చేరారు. మధ్యలో మళ్లీ ఉపాధి కోసం పట్టణాలకు చేరారు. తిరిగి సెకండ్‌వేవ్‌తో ఇప్పుడు సొంతూళ్లకు చేరుతున్న వారు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. హామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేసేవారు. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. ాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన జిల్లాల్లో విజయనగరం ఒకటి. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవు తున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్‌ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మికకుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. అయితే కరోనా ఇప్పుడు వారి జీవితాల్లో తీరని వేదన మిగిల్చింది. పనులున్న చోట కరోనా కారణంగా లాక్‌డౌన్‌లు, కర్ఫ్యూలతో తిరిగి ఊళ్లకు చేరుతున్నారు.

# మిగతా మూడు దశల్లో మార్పు వచ్చేనా

**కాంగ్రెస్ నినాదాల్లో కానరాని స్పష్టత**

**ప్రజల్లో భరోసా కల్పించలేక పోతున్న నేతలు**

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌లో మార్పు కనిపించడం లేదు. ప్రజలకు చేరువయ్యే ప్రకటనలు రావడం లేదు. కేవలం డబ్బుల పంపిణీ, మహిళల ఖాతాల్లో లక్ష జమవంటి పథకాలతో ఎన్నికల్లో గట్టెక్కాలని చూస్తోంది. కర్నాకట తరవాత తెలంగానలో అధికారం రావడంతో అలాంటి పథకాలతో కాంగ్రెస్ మేనిఫెస్టో రూపొందించి ముందుకు సాగుతోంది. కర్నాటకలో బిజెపి అవినీతి, తెలంగాణలో కెసిఆర్ అహంకారం వల్ల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేశారు. అంతేగాని సంస్థాగతంగా కాంగ్రెస్ బలంగా ఉందనడానికి లేదు. కాంగ్రెస్ ఉచిత హామీలు ఏ మేరకు ఫలించాయన్నది రేపటి ఫలితాల్లో తేలనుంది.
దేశంలో అతి పెద్ద రాష్ట్రం అయిన ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ కేవలం 2.32 శాతం మాత్రమే సంపాదించింది. ఉత్తరాఖండ్‌లో అధికారంలో ఉన్న బిజెపిని ఓడించే పరిస్థితులు ఉన్నప్పటికీ గెలిపించగల నాయకత్వం లేదని రుజువు చేసుకుంది. పంజాబ్‌లో ఆఖరి రోజుల్లో ముఖ్యమంత్రిని తొలగించి, ఆచరణ సాధ్యం కాని ప్రయోగాలు చేసి కుప్పకూలిపోయింది. 30 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పంజాబ్‌లో డిపాజిట్ కోల్పోయారు. పదేళ్ల క్రితం కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో ఆ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా ఉన్నది. 2014లో కాంగ్రెస్ 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉండేది. ఇప్పుడు కేవలం మూడు రాష్ట్రాలకే పరిమితమైంది. 2013కు ముందు 15 సంవత్సరాల పాటు కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలో ఉండేది.
2020 ఎన్నికల్లో ఆ పార్టీకి ఢిల్లీలో కేవలం 5 శాతం ఓట్ల కంటే తక్కువ వచ్చాయి. 63 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పూర్తిగా తుడిచి పెట్టుకుని పోయింది. ఢిల్లీ, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్ లాంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ తలరాతని మార్చగలగిన శక్తి ఇప్పుడున్న ముగ్గురు నేతలకు లేదు. అయితే కాంగ్రెస్ ఇప్పటికీ మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, హర్యానా, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో ఎంతో కొంత బలంగా ఉన్నది. ఇందులో కర్నాకట, తెలంగాణల్లో అధికారం దక్కించుకుంది. ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా క్రింది స్థాయి నుంచి పార్టీలో జవజీవాలు కల్పించాల్సి ఉన్నది. గ్రామ స్థాయినుంచి పార్టీని బలోపేతం చేయాల్సి ఉన్నది. దళితులు, వెనుకబడిన వర్గాలు మళ్లీ కాంగ్రెస్ పట్టులోకి వచ్చేందుకు ఏమిచేయగలమా అని ఆ పార్టీ నేతలు ఆలోచించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ జనంలో కదలిక తేగలిగిన పరిస్థితిలో ఉన్నదా లేదా, తెచ్చేందుకు ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి అని ఆ పార్టీ నేతలే చర్చించుకోవాలి. జనంలో కదలిక రావాలంటే జనాన్ని ఆలోచింపచేసే ఒక సిద్దాంతం, లేదా నినాదం అవసరం. ఎలాంటి నిర్ణయాలు తీసుకుని వెళితే ప్రజలు నమ్ముతారన్నది ముఖ్యం. ఆ దిశగా ఆలోచన చేయాలి. లేకుంటే కాంగ్రెస్ చరిత్రపుటల్లో మాత్రమే కనిపిస్తుంది. అందుకు మిగిలిన మూడు దశల ఎన్నికల్లో అయినా సంయమనంతో, స్పష్టతతో ముందుకు సాగాల్సి ఉంది.



# యశ్ టాక్సిస్‌లో హ్యూమా ఖురేషి

'కేజీఎఫ్' చిత్రం పాన్ ఇండియా స్థాయి సక్సెస్ కావడంతో యశ్ క్రేజ్ మామూలుగా పెరగలేదు. పాన్ ఇండియాలో గుర్తింపు పొందిన స్టార్స్‌లో అతను కూడా ఒకడిగా స్థానం సంపాదించుకున్నారు. ఆయన తదుపరి చిత్రం 'టాక్సిక్'. గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో నయనతార ఓ ప్రధాన పాత్రపోషిస్తునట్లు ఇప్పటికే వార్తలు హల్‌చల్ చేశాయి. ఇప్పుడు ఇందులో మరో పాత్రలో బాలీవుడ్ భామ హ్యూమా ఖురేషీ ఎంపిక అయినట్లు సమాచారం అందింది. ఇందులో ఆమె పాత్ర పూర్తిగా యాక్షన్ తరహాలో ఉంటుందని చిత్ర వర్గాల నుంచి సమాచారం. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనున్న ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్‌కు ఎంతో ప్రాధాన్యం ఉందని ఇప్పటికే యాష్ తెలిపారు. దానికోసం యూఎస్‌లోని కొన్ని ప్రముఖ అంతర్జాతీయ వీఎఫ్ఎక్స్ స్టూడియోలతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా వెర్షన్, ఇంటర్నేషనల్ వెర్షన్‌గా రెండు రూపాల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ విడుదల కానుంది.



# వేట్టాయన్ పూర్తి చేసిన రజనీకాంత్

వయసుతో సంబంధంతో లేకుండా యువ హీరోలతో పోటీ పడుతూ వరుస చిత్రాల్లో నటిస్తున్నారు తలైవా రజినీకాంత్. సెట్స్ మీదున్న సినిమాల్ని త్వరగా పూర్తి చేస్తూ, కొత్త కథల్ని ఆహ్వానిస్తూ మెరుపు వేగం ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కథానాయకుడిగా టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో రూపొందుతున్న 'వేట్టయాన్' ఇప్పటికే ఆయన పార్ట్ చిత్రీకరణ పూర్తి చేశారు. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. దర్శకుడు, చిత్రబృందం రజనీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఫొటోని అందులో పంచుకుంది. ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, రానా దగ్గుబాటి, ఫహాద్ ఫాజిల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరులోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రానికి ఇంకా తెలుగు టైటిల్ ఖరారు కాలేదు. ఈ చిత్రం తర్వాత లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' చిత్రం కోసం రంగంలోకి దిగుతారు. ఆ తర్వాత 'జైలర్ 2' పట్టాలెక్కించే ప్రయత్నాలు చేస్తున్నారు.

# నేడు డబుల్ ఇస్మార్ట్ వీడియో విడుదల




రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన బ్లాక్‌బస్టర్ మూవీ 'ఇస్మార్ట్' శంకర్. 2019లో విడుదలైన ఈ చిత్రం అటు పూరి, ఇటు రామ్‌కు ఓ డిఫరెంట్ ఇమేజ్‌ను తీసుకొచ్చింది. ఇప్పుడు ఆ మూవీ కొనసాగింపుగా 'డబుల్ ఇస్మార్ట్' వస్తోంది. మే 15వ తేదీన ఈ మూవీకి సంబంధించి 85 సెకన్ల వీడియోను విడుదల చేయనున్నారు. ఈ క్రమంలో 'డబుల్ ఇస్మార్ట్ రీక్యాప్' అంటూ స్పెషల్ వీడియో పూరి జగన్నాథ్ విడుదల చేశారు. 'ఇస్మార్ట్ శంకర్' మూవీలోని సన్నివేశాలతో పాటు అప్పుడు థియేటర్స్‌లో అభిమానులు చేసిన సందడితో కూడిన సన్నివేశాలను ఇందులో పొందుపరిచారు.



# రిలీజ్‌కు రెడిగా ఉన్న విక్రమ్...తంగలాన్



కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తోన్న హిస్టారికల్ డ్రామా తంగలాన్ పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన తంగలాన్ గ్లింప్స్‌తోపాటు ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుందని అప్‌డేట్ వచ్చిందని తెలిసిందే. తాజాగా దీనిపై మరో వార్త వచ్చేసింది. తంగలాన్ జూన్ 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుండటం దాదాపు ఫైనల్ అయినట్టేనని దీనిపై అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి స్పెషల్ వీడియోను షేర్ చేయగా.. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలిసిపోతుంది. ఈ వీడియో చూసిన మూవీ లవర్స్ విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తుండగా.. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి ఇప్పటికే మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్డ్‌గా కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

# అల్లు శిరీష్..బడ్డీ ఫస్ట్ లుక్స్ విడుదల




టాలీవుడ్ యాక్టర్ అల్లు శిరీష్ ప్రస్తుతం బడ్డీ సినిమాలో నటిస్తున్నాడని తెలిసిందే. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న బడ్డీ నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తోపాటు గ్లింప్స్ వీడియోను లాంఛ్ చేయగా.. నెట్టింట హల్ చల్ చేస్తోంది. రౌడీ గ్యాంగ్ టెడ్డీని చంపేందుకు ప్రయత్నించే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ వీడియో చెబుతోంది. చాలా రోజుల తర్వాత ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ ఆ పిల్ల కనులే సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను ఉదయం 10 గంటలకు లాంఛ్ చేయనున్నట్టు ప్రకటించారు. హీరోహీరోయిన్లు ఫోన్‌లో చిట్‌చాట్ చేస్తున్న లుక్ ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇక టెడ్డీ మనుషుల్లా ప్రవర్తించడం.. రౌడీలు టెడ్డీని టార్గెట్ చేయడం.. అల్లు శిరీష్ టెడ్డీని కాపాడేందుకు ఎందుకు ప్రయత్నిస్తున్నాడనే అంశాల చుట్టూ సినిమా ఉండబోతున్నట్టు గ్లింప్స్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఆర్య నటించిన టెడ్డీకి రీమేక్‌గా వస్తున్న ఈ చిత్రానికి సామ్ ఆంటోన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కేఈ జ్ఞానవేళ్ రాజా సమర్పణలో ఆధన జ్ఞానవేళ్ రాజాతో కలిసి నిర్మిస్తున్నారు. బడ్డీలో అజ్మల్ అమిర్, ప్రిషా రాజేశ్ సింగ్, ముఖేశ్ కుమార్, మహ్మద్ అలీ, ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. బడ్డీకి హిప్ హాప్ తమిజా సంగీతం అందిస్తున్నాడు. అల్లు శిరీష్ ఈ సారి ఎవరూ టచ్ చేయని స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు గ్లింప్స్‌తో అర్థమవుతోంది.

# అప్పుడే ఆ ఇద్దరికీ పోటీగా కళావతి!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న అలియాభట్ కెరీర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వరుస విజయాలతో దూసుకుపోతుంది. అమ్మడిప్పుడు ఏకంగా సీనియర్ భామలతోనే పోటీ పడుతుంది. వాళ్లతో సమాన పారితోషికం అందుకుంటుంది. హాలీవుడ్ లో నటించిన అనుభవం..బాలీవుడ్ క్రేజ్ దృష్ట్యా భారీగానే సంపాదిస్తుంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా కథ నచ్చితే ఎలాంటి సినిమాలైనా ఒకే అంటూ ముందుకెళ్తుంది. అలాగే కియారా అద్వాణీ కూడా ఇదే దూకుడుతో సినిమాలు చేస్తోంది. ఇప్పటికే నటిగా తన బ్రాండ్ బాలీవుడ్ లో వేసేసింది. ఎలాంటి పాత్రలైనా కియారా ఒకే అంటూ దూసుకుపోతుంది. యంగ్ హీరోలకు పర్ఫెక్ట్ ఛాయిస్ కియారా అనే ముద్రను వేసుకుంది. తెలుగులో గేమ్ ఛేంజర్‌సినిమాతో పాన్ ఇండియా మార్కెట్లో కి అడుగు పెడుతుంది. ఇలా కియారా...అలియా భారీ స్టార్ డమ్ ఉన్న హీరోయిన్లు. అయితే వీళ్లిద్దరితో పాటు పోటీకి సై అంటోంది కీర్తిసురేష్. అమ్మడు ఇప్పుడే బాలీవుడ్ లో కెరీర్ మొదలు పెట్టింది. ఇంకా ఒక్క సినిమా కూడా రిలీజ్ చేయలేదు. కమిట్ అయిన చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి.అయినా తగ్గేదేలే అంటూ నార్త్ లో ఆ ఇద్దరితో ఓ సినిమా విషయంలో పోటీకి దిగింది. కిలాడీ అక్షయ్ కుమార్ హీరోగా ప్రియదర్శన్ దర్శకత్వంలో ఓ సినిమా లాక్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా ఈ ముగ్గురి భామల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. ముగ్గురుతోనూ దర్శకుడు సంప్రదింపులు జరిపారు. అయితే వాళ్లలో ఎవర్ని తీసుకో వాలి? అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఉన్న ఒక్క హీరోయిన్ పాత్రకు ముగ్గురు పక్కాగా సరిపోవడంతో? దర్శకుడు ఎంపిక విషయంలో తర్జన భర్జన పడుతున్నట్లు ప్రచారం సాగుతుంది.క్రేజ్ ప్రకారం చూసుకుంటే? బాలీవుడ్ లో లీస్ట్ లో కీర్తి సురేష్ ఉంటుంది. అలియా..కియారా కి అక్కడ ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. అలియాభట్ అయితే సోలోగా బాక్సాఫీస్ ని షేక్ చేయగలదు. కియారా అయితే పాత్ర కోసం పరిమితుల్ని క్రాస్ చేయగలదు. ఈ రెండు కూడా కీర్తిలో కష్టం. వాళ్లిద్దరి అంత డేరింగ్ గా చేయగలదా? అన్న దానిపై దర్శకుడు ప్రధానంగా ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరి తుదిగా ప్రాజెక్ట్ లోకి ఎవరు వస్తారు? అన్నది చూడాలి.